

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## మెగా పీపుల్స్ సర్వేకి అపూర్వ స్పందన



**నెల్లూరు సిటీ, ఏప్రిల్15, ప్రభాతవార్త** వైయస్ఆర్‌సిపి నిర్వహిస్తున్న మెగా పీపుల్స్ సర్వేకి అపూర్వ స్పందన వస్తుందని మంత్రి కాకాణి తెలిపారు. జిల్లా పార్టీ కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం విజయవంతంగా జరుగుతున్న సందర్భంగా ఎంపీ నెల్లూరు రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీలు మేరుగ మురళీ, చంద్రశేఖర్‌రెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్ తదితరులతో కలిసి జిల్లా స్థాయి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఏప్రిల్7న జగనన్నే మా భవిష్యత్తు పేరుతో మెగా పీపుల్స్ సర్వే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలు సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ఉన్న నమ్మకాన్ని ప్రజా మద్దతు సర్వే ద్వారా నమోదు చేస్తున్నారన్నారు. మెగా సర్వే కార్యక్రమం ప్రారంభించిన వారం రోజుల్లోపే విశేష ప్రజాదరణ సొంతంచేసుకుందని తెలిపారు. కేవంల వారం రోఉల్లో వైసీపీ 7లక్షల మంది సైనికులు 62లక్షల కుటుంబాలకు చేరువైయ్యారన్నారు. సీఎం జగన్ ప్రభుత్వంపై తమ విశ్వాసాన్ని 47లక్షల మంది 8296082960కు మిస్డ్‌కాల్ ఇచ్చి వ్యక్తం చేశారన్నారు. ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనతో వైసీపీ క్యాడర్ రెట్టింపు ఉత్సాహంతో మా నామ్మకం నువ్వే జగన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారన్నారు. ఈ సర్వేలో వచ్చిన ఫలితాలను నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రదర్శిస్తామన్నారు. మలిదశ కార్యక్రమంలో ప్రతిపక్షపార్టీలకు మద్దతుగా ఉన్న ప్రాంతాల్లోని ప్రజలకు అందిచంఇన సంక్షేమ పథకాలను వారి ఇళ్లవద్దకే వెల్లి వివరించాలని వైసీపీ అదిష్టానం నిర్ణయం తీసుకుందన్నారు. గత ప్రభుత్వం-జగనన్న ప్రభుత్వ బుక్‌లెట్ ద్వారా ఇద్దరి పాలనలో తేడాను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ప్రజల ఆర్థిక స్థితిగతులను నేరుగా మెరుగు పరిచేలా పాలన చేస్తూ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి చర్యలు తీసకుంటున్నారన్నారు. మేనిఫెస్టోలోని 98%హామీలను నెరవేర్చారన్నారు. ఫేక్ ఫోటోలను సెల్ఫీ చాలెంజ్ చేస్తూ సోషల్ మీడియాలో అనవసర హంగామా చేస్తున్నారని ప్రతిపక్షంపై మండిపడ్డారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ గడపగడపకు తిరుతున్నామన్నారు. సామాన్య ప్రజలతో పాటు లబ్ధిపొందిన టిడిపి సానుభూతి పరులు సైతం ఇంటింకి స్టిక్కర్లు అంటించుకుంటున్నారన్నారు. ఈ సర్వేపై విషంచిమ్మేలా సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. మీడియా సమావేశంలో రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మాజీ బిసిసిబి చైర్మన్ ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, కార్పొరేటర్లు, జడ్పీటీసీలు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం ప్రశాంతతకు చిహ్నం



**ఆత్మకూరు, ఏప్రిల్15ప్రభాతవార్త:** పచ్చని చెట్లను చూస్తుంటే మనసు ప్రశాంతంగా ఉంటుందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు ఇరిగేషన్ కార్యాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఇరిగేషన్ ఇఇ వెంకటేశ్వరరావ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు , ప్రజా ప్రతినిధులతో కలసి కార్యాలయం చుట్టూ మొక్కలు నాటారు. పచ్చదనం ఉంటే అంతా ఆహ్లాదకరంగా ఉంటుందనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. మొక్కను నాటి సంరక్షించే వారిపేరు ఆ మొక్కవద్ద ఏర్పాటు చేసి వారిని ఇంకా ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటి సంరక్షించి ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేసేవాకి ప్రోత్సాహక నగదును కూడా అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద తప్పకుండా మొక్కలు నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ ఎం.కృష్ణమోహన్, ఆత్మకూరు డియస్పీ కోటారెడ్డి, ట్రాన్స్‌కో డిఇ , ఇన్‌చార్జ్ మున్సిపల్ కమీషనర్ నాగేశ్వరరావ్, వైస్‌చైర్మెన్ ఎస్.కె.సర్దార్, వైసిపి నాయకులు ఇందూరు వెంకటరమణారెడ్డి, డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, రాపూరు వెంకటసుబ్బారెడ్డి, ఏఎస్‌పేట మండలాధ్యక్షురాలు పద్మజారెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## జగనన్న కాలనీ పనులు వేగవంతం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్15, ప్రభాతవార్త** నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గృహవసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తి చేసిన గృహాలను లబ్ధిదారులకు అందజేయాలని నగరపాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత్ అదేశించారు. శనివారం కార్యాలయంలో జగనన్న కాలనీ నిర్మాణ పనుల పురోగతిని సంబంధించిన విభాగాల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ లబ్ధిదారుల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో లేఅవుట్ల నిర్మాణ పనులు, అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్తు, వీధిదీపాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డుమార్గాలు, పచ్చదనం వంటి మౌళిక సదుపాయాలను కల్పించి లబ్ధిదారులకు త్వరితగతిన గృహాలను కేటాయించాలని కోరారు. భవన నిర్మాణ రంగం కార్మికులను పెద్ద సంఖ్యలో నియమించుకుని నిరా ్మణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ పిడి వెంకటదాస్, ఈఈ, డిఈ, ఏఈలు నగరపాలక సంస్థ ఎస్.ఈ సంపత్ కుమార్, ఈఈసంజయ్, ఏఈలు, మెప్మాపిడి రవీంద్ర, డిసిఓ నగరపాలక సంస్థ హౌసింగ్ ఇంచార్జ్ సూపరింటెండెంట్ అధికారి సిద్ధిఖ్ పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ సభ్యత్వాన్ని పునరుద్దరించాలంటూ సంకల్పదీక్ష



**నెల్లూరు, ఏప్రిల్15 ప్రభాతవార్త-విద్య** కాంగ్రెస్ జాతీయనాయుడు రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వ సస్పెన్షన్‌ను తక్షనం ఎత్తివేసి సభ్యత్వాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ ప్రముఖవైద్యురాలు, పార్టీ నాయకురాలు పల్లంరెడ్డి యశోధర శనివారం సంకల్ప దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. తమ నాయకులు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్రకు ప్రజలనుండి విశేషమైన స్పందన వచ్చిందన్నారు. దీనిని జీరి ్ణంచుకోలేని మెదీ ప్రభుత్వం కక్ష్యపూరితంగా, అక్రమ కేసులు బనాయించి ససె ్పన్షన్‌కు గురిచేశారన్నారు. కేంద్రం నియంతృత్వ పాలన సాగించేందుకు ప్రజలు రాతి యుగంలో లేరని, నిజా నిజాలుతెలుసుకునే సత్తువ వారికి ఉందన్నారు. కేంద్రంలో బిజెపికి, రాష్ట్రంలోని వైకాపాకు ప్రజలు తగిన గుణపాఠంచేప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. దేశం కోసం ప్రాణాలను కూడా త్యాగం చేసిన కుటుంబ నేపద్యం కలిగినరాహుల్ పై అనర్హత వేటు వేటయం ప్రజా స్వామ్యానికే సిగ్గుచేటని వెంటనే సస్పెన్షన్‌ను ఎత్తివేయ్యాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళణ గల్లీనుండి డిల్లీ స్థాయికి చేరుతుందన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సివి.శేషారెడ్డి, నాయకులు తేల్లపల్లి సురేష్‌బాబు, ఉడతా వెంకట్రావు, షేక్ పయాజ్, అన్నం లతా, సుజాత, మాభాషా, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కాకాణిని కలిసిన కార్పొరేషన్ కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్15, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నెల్లూరు లోని వారి క్యాంపు కార్యాలయం నందు నెల్లూరు నగరపాలక సంస్థ కమీషనర్ వికాస్‌మర్మత్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



## తూతూమంత్రంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక

**చేజర్ల, ఏప్రిల్15ప్రభాతవార్త:** మండలంలో ఉపాది హామీ పనులకు సంబంధించి నిర్వహించిన సామాజిక తనిఖీ తూతూమంత్రంగా సాగింది. 6కోట్ల రూపాయల విలువచేసే పనులు జరిగినప్పటికీ కొన్ని గ్రామాల్లో ఎలాంటి అవకతవకలు లేవంటూ సామాజిక తనిఖీ నివేదికలో తేలడం గమనార్హం. ప్రజావేదికలో నిర్వహించే అంశాన్ని సంబంధిత గ్రామాల్లో ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేయలేదు. అక్రమాలకు సంబంధించిన రికవరీ కూడా నామమాత్రంగా వేశారు. కొన్ని శాఖల అధికారులు తనిఖీకి హాజరు కాలేదు. తనిఖీ కి సంబంధించిన పూర్తి నివేదికను బహిర్గతం చేయలేదు. మండలంలో భారీగా ఉపాదిహామీ పనుల్లో అక్రమాలు జరిగినా తగిన చర్యలు తీసుకొనకపోవడంపై బిజెపి నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజా వేదికలోనే అక్రమాలపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# అక్రమంగా తెల్లరాయి తవ్వకాలు-మామూళ్ల మత్తులో అధికారులు

**సైదాపురం ఏప్రిల్ 15 ప్రభాతవార్త** మండలంలోని అటవీ ప్రాంతంలో యధేచ్ఛగా తెల్లరాయి అక్రమరవాణా జరుగుతుంది. ఇతర దేశాలలో తెల్లరాయి ఖనిజానికి మంచి గిరాకీ ఉండడంతో దానిని వెలికి తీసేందుకు అక్రమదారులు కోట్ల రూపాయాలు ఖర్చుపెడుతున్నారు. ప్రధానంగా గిలించర్ల, పెరుమాళ్లపాడు, క్రిష్టారెడ్డిపల్లి, మరలపూడి గ్రామ పరిసర అటవీ ప్రాంతంలో అక్రమార్కులు యంత్రాల సహాయంతో ఖనిజాన్ని వెలికితీసి రాత్రి పగలు తేడా లేకుండా ఆక్రమంగా తరలించుకొని వెళుతున్నారు. దీంతో ప్రభుత్వానికి కోట్ల రూపాయాలు ఆదాయానికి గండిపడుతుంది. అక్రమ తవ్వకాల విషయం తెలిసినా అటవీశాఖ అదికారులు మౌనం వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇందుకు కారణం త్వకాలు జరుపుతున్న ప్రాంతాలను అటవీ శాఖాధికారులు సిబ్బంది గుర్తించి అక్రమార్కులతో చేతులు కలిపి మామూళ్ళు తీసుకొని చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. అనాధికార ఒప్పందం లేకుండా ఎవ్వరైనా అటవీ భూములలో తవ్వకాలు జరిపితే వారిని బయపెట్టి జిల్లా అటవీ అధికారుల పేర్లు చెప్పి దారికి తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శలున్నాయి. కాని వాహానాలను స్వాధీనం చేసుకొని కంటితుడుపు కేసులతో అక్రమార్కులను దారికి తెచ్చుకొని లక్షలలో మామూళ్ళు తీసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే క్రమంలో గురువారం అర్ధరాత్రి సైదాపురం మండలం గులించర్ల అటవీ ప్రాంతాలలో తెల్లరాయి తవ్వకాలు జరుపుతున్న ఆ ప్రాంతాన్ని గుర్తించి అటవీ సిబ్బంది వెళ్లారు. తవ్వకాలు





జరుపుతున్న జెసిబిని నిలిపివేసి అక్రమార్కులతో రాయబారంతోనడిపిన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒప్పందం కుదరకపోవడంతో జెసిబిని స్వాదీనం చేసుకొని తెల్లరాయి లోడుతో వెళుతున్న టిప్పర్‌ను వెంబండించగా టిప్పర్ డ్రైవర్ స్థానిక తోటలలోకి వెళ్లి టిప్పర్‌లో ఉన్న తెల్లరాయి ఖనిజాన్ని డంపింగ్ చేసి ఖాళీ టిప్పర్‌ను వదిలి వెళ్లిపోయాడు. దీంతో తప్పనిసరి పరిస్థితులలో ఆ వాహానాలను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకొని గురువారం నుండి శుక్రవారం వారం వరకు రాజీ ప్రయత్నం చేసి రాజీవిషయం బయటకు పొక్కడంతో తప్పని పరిస్దితులలో వాహానాలను సీజ్ చేసి నెల్లూరులోని నగరవనంకు తరలించినట్లు తెలిసింది. మూడు రోజుల క్రితం ఆ ప్రాంతంలో అక్రమంగా ఖనిజాన్ని తీసుకొని వెళుతున్న



మూడు ట్రాక్టర్లు పట్టుకొని ఒక ట్రాక్టర్‌ని మాత్రమే సీజ్ చేశారని తెలిసింది. మండలంలో తెల్లరాయి విస్తారంగా ఉన్న అటవీ ప్రాంతంలో అటవీ అధికారుల కనుసన్నలలో యద్దేచ్ఛగా అక్రమ తెల్లరాయి తవ్వకాలు జరుగుతున్నా జిల్లా స్థాయి అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తవ్వకాలు జరిపిన తెల్లరాయిని మైనింగ్ లీజ్‌యాడ్‌లకు దొడ్డిదారిన విక్రయించి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖనిజ వనరుల ఆదాయాన్ని గడించాలని ప్రయత్నిస్తుంటే అటవీ శాఖ అధికారుల చేతి వాటం కారణం తీవ్రనష్టం కలుగుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి ఈ అక్రమరవాణాను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన అజెండా

**వెంకటాచలం ఏప్రిల్ 15 ప్రభాతవార్త** అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పని చేసి గ్రామంలో పూర్తి స్థాయిలో మౌళిక వసతులు ఏర్పాటు చేసి ప్రజలు వద్దకే నేరుగా పరిపాలనను తీసుకొని పదకాలు అందజేయటం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలో అనికేపల్లి పంచాయతీలోని గోలగమూడి గ్రామంలో గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమ నిర్వహించారు. ముందుగా మంత్రి కాకాణి భగవాన్ వెంకయ్య స్వామి ఆశ్రములో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రికి ఈవో బాలసుబ్రహ్మణ్యం శాలువతో సన్మానించి తీర్ద ప్రసాదాలు అందజేశారు.

మంత్రి మాట్లడుతూ అర్హత కల్గిన ప్రతి కుటుబానికి సంక్షేమ పదకాలు అందుతున్నాయ, లేదా అనే విషయాలు తెలుచకోని



సాంక్షేతిక కారణంతో నిలిచి పదకాలను వెంటనే అందజేయటయటం జరుగుతుందన్నారు. గోలగమూడి పంచాయతీలో 12 కొట్ల 13లక్షల రూపాయలతో అభివృద్ది పనులు చేపట్టాడం జరిగిందన్నారు.

నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరదం పడుతున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో కనీఎరుగన రీతీలో అనేక రకాలు అభివృద్ది కార్యక్రమ నిర్వహిస్తున్నామన్నారు. ఎంతో మంది సిఎంలను, ప్రభుత్వాలను చూశామని హామీ ఇచ్చి పూర్తి స్థాయిలో అమలు చేసిన ఘన చరిత్ర జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ప్రతి పక్షాలు భాదుడే భాదుడు, ఇదేమి కర్మ కార్యక్రమాలతో సోషల్ మిడియాకు ప్రచారానికి పరిమితమైనది అన్నారు. గోలగమూడి గ్రామంలో మంత్రి కాకాణి ప్రజలు పూలమాలతో శాలువలతో ఘనంగా బ్రహ్మ రదం పట్టారు. ఈకార్యక్రములో తహశీల్దార్ కృష్ట, అన్ని శాఖలుదికారులు, నాయకులు ఉప ఎంపిపి కనుపూరు కోదండరామిరెడ్డి, కోదూరు ప్రదీప్ కూమర్‌రెడ్డి, రాజా నాయదు, సురేష్, జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య కిరణ్ తదితరులు పాల్గోన్నారు.

# పర్యవేక్షక శాఖ అధికారులతో సమీక్ష

**నెల్లూరు అర్బన్, ఏప్రిల్15, ప్రభాతవార్త** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వేగంగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హరినారాయణ్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ చాంబర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన అభివృద్ధి పనులపై పర్యవేక్షక శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయాల వారీగా మంజూరైన పనులను క్షే త్రస్థాయిలో ఆయా పర్యవేక్షక శాఖల అధికారులు పరిశీలించి, పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. మంజూరైన పనులకు సంబంధించి బిల్లులను సకాలంలో అప్లోడ్ చేయాలని సూచించారు. మంజూరైన పనులకు సంబంధించి ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతనే ప్రతిపాదనలు పంపాలన్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీలు అన్ని కూడా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో



మంజూరైన పనులను త్వరితగతిన మొదలుపెట్టి పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈలు అశోక్‌కుమార్, రంగవరప్రసాద్, సంపత్‌కుమార్, సిపిఓ సాలెంరాజు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

**ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ పటిష్టంగా అమలు చేయండి**

జిల్లాలో సాగునీటి, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ పటిష్ఠంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణ్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌జిల్లా కలెక్టర్ హరినారాయణ్, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమైజిల్లాలో సాగునీటి లభ్యత, ప్రాజెక్టుల నిర్వహణ, ఇరిగేషన్ కెనాల్స్ పరిస్థితి, ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించినభూసేకరణ ప్రక్రియ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ఇరిగేషరన్ కెనాల్స్ నిర్వహణ పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. జిల్లాలో మంజూరైన ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి చేపట్టిన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, సోమశిల ప్రాజెక్టు ఎస్ఈ వెంకటరమణారెడ్డి, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో పరిశుభ్రతను పాటించాలి

**చేజర్ల, ఏప్రిల్15ప్రభాతవార్త:** పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్(ప్లానింగ్)సి.హెచ్.వానుదేవరావ్ పేర్కొన్నారు. శనివారం ఆయన చేజర్ల మండలంలోని కొల్లపనాయుడుపల్లి, కలువాయి మండలంలోని దాచూరు ఉన్నతపాఠశాల , రాపూరు మండలంలోని గోనుపల్లి ప్రాథమికోన్నతపాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. జగనన్న విద్యాకానుక 4వ విడతకు సంబంధించి విద్యార్థులకు అందజేయాల్సిన వసతుల్లో నాణ్యత ఉందా లేదా, ఇండెంట్ సక్రమంగా నమోదు చేసి ఉందా లేదా , బూట్లు కొలతలు ఆన్‌లైన్‌కు , నేరుగా ఉండడానికి తేడాలేమైనా ఉన్నాయా అన్న విషయాలను పరిశీలించారు. బూట్లు కొలతలను రాండమ్‌గా తనిఖీ చేశారు. కొన్ని పాఠశాలల్లో కొలతలు సక్రమంగా ఉన్నాయని , మరికొన్ని పాఠశాలల్లో కొద్దిగా తేడాలున్నాయన్నారు. తేడాలుగా నమోదు చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. పాఠశాల పరిసరాలను



పరిశీలించారు. మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచుకోవాలని , పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలన్నారు. రాగిజావ అందిస్తున్నారా లేదా అన్న విషయాన్ని విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహార పదార్థాలను వడ్డించాలని , మెనూలో తేడాలొస్తే సహించేది లేదన్నారు. భోజనాలు కట్టెల పొయ్యపై వండితే తగుచర్యలు తీసుకుంటామన్నారు. అన్ని పాఠశాలలకు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేసినప్పటికీ వాటిని ఉపయోగించకుండా కట్టెలపొయ్యి వాడడం సరికాదన్నారు . విద్యార్థుల హాజరు ను స్వయంగా తనిఖీచేశారు. అనంతరం తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. జగనన్న విద్యాకానుక కిట్లు పాఠశాల ప్రారంభం తొలిరోజునే అందజేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాటు ్ల చేస్తున్నా మన్నారు. విద్యార్థులకు అందజేసే 8రకాల జగనన్న విద్యాకానుక కిట్లు నాణ్యతతో ఉండాలన్నారు. నాణ్యతలో ఎలాంటి పొరపాటు జరిగినా ఒప్పుకునేది లేదన్నారు. జెవికె కిట్లను భద్రపరిచే గదులను పరిశీలించారు. కమిటీల ఆధ్వర్యంలో జెవికె కిట్లను తీసుకొని పాఠశాలలకు సరఫరా చేయాలని సూచించారు. పాఠ్యపుస్తకాలతోపాటు యూనిఫాం ,బూట్లు, బెల్టు, బ్యాగులు, సాక్సులు అందరికి సక్రమంగా అందించాలని, వాటిని అందించిన వెంటనే బయో మెట్రిక్ వేయించాలన్నారు. జెవికె కిట్లు పంపిణీలో అవకతవకలకు పాల్పడితే సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎపిఒ ప్రసాద్, ఉపాధ్యాయులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ చీర్ల ప్రసాద్, సిఆర్‌పి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తుంది



**కలువాయి ఏప్రిల్ 15ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందడుగు వేస్తు ప్రజలకు పారదర్శకంగా సంక్షేమపథకాలు అమలు చేసిన ఘనత జగనన్నకే సాధ్యమైందని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త రాష్ట్ర కమ్యూనిటి డవలప్‌మెంట్ బోర్డు చైర్మన్ నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి పేర్కున్నారు. కలువాయి మండలంలోని పెన్నబద్వేల్ గ్రామంలో శనివారం నేదురుమల్లి ఆద్వర్యంలో జడ్‌పిటిసి అనీల్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో గడపడపకు వైకాపా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గడగడపకు తిరుగుతు రా ష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమపథకాలు ప్రజలకు ఏమేర అందాయో పథకాల ద్వారా ఎంత లబ్దిపొందారో వారికి వివరిస్తు మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించాలని రాంకుమార్‌రెడ్డి కోరారు. అక్కడక్కడ ప్రజల ద్వారా సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారుల ద్వారా త్వరితగతిని పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. గ్రామంలోని ప్రతి గడపగడపకు స్వయంగా రాంకుమార్‌రెడ్డి వెళ్లి అందరిని పలకరించడం గమనార్హం ఈకార్యక్రమంలో ఎంపిపి ఆర్ లక్ష్మిదేవి, పార్టీ మండల కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ దాసరి వెంకటలక్ష్మమ్మ, ఎంపిటిసి దూదల ఆదెమ్మ, వైసిపి నాయకులు బెల్లం వెంకటసుబ్బారెడ్డి, గోపిదేశి లక్ష్మినరసయ్య, పొన్నపల్లి శ్రీనివాసులు, ఆళ్ల పెంచలయ్య, చాట్ల మల్లికార్జున, దర్శి చిన్నయ్య, చంద్రశేకర్, నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్లు, వాలింటరీలు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపికి ప్రజా పోరాటాల ద్వారా బుద్ది చెప్పాలి



**కావలి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** ప్రజా వ్యతిరేక నిరంకుశ, మతోన్మాద బిజెపికి ప్రజా పోరాటాల ద్వారా బుద్ది చెప్పాలని సిపియం, సిపిఐ నేతలు తెలిపారు. కావలి పట్టణంలోని తుమ్మలపెంట బస్టాండ్ సెంటర్, కసాయి వీధి, హరిజనవాడ, ఆర్టీసి బస్టాండ్ ప్రాంతాలలో శనివారం కమ్యూనిస్టుల అధ్వర్యంలో ప్రచార కార్యక్రమం జరిగింది. ప్రతి ఒక్కరికి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటీ సభ్యులు పసుపులేటి పెంచలయ్య, సిపిఐ కార్యదర్శి నాగరాజు, నాయకులు కె.చెన్నయ్య, గోచిపాతల ప్రవీణ్, ఎస్.ప్రభాకర్, చేవూరు కొండయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోడీని గద్దె దింపాల న్నారు. ఆదాని, అంబానిలకు దేశ సంపదను కేంద్రం దోచిపెడుతోందన్నారు. పెట్రోలు, డీజల్, వంట గ్యాస్, రైలు చార్జీలు తదితర టాక్స్‌లతో ప్రజలు మోయలేని భారాన్ని మోస్తున్నారన్నారు. ప్రజాసా వ్మ్య హక్కులను కాలరాస్తూ మతవిద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజల ఐక్యతను దెబ్బతీస్తూ మోడీ పాలన సాగు తోందని దుయ్యబట్టారు. 75 సంవత్సరాల క్రితం అంబేద్కర్, మహాత్మా గాంధీ, మౌలానా ఆజాద్, పటేల్, బాబు జగజ్జీవన్‌రామ్ వంటి మహనీయుల నేతృత్వంలో రూపొందించుకున్న రాజ్యాంగం నేడు ప్రమాదంలో పడిందన్నారు. దేశ ప్రజల హక్కుల కోసం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వంపై సిపియం, సిపిఐ పార్టీలు కొనసాగిస్తున్న పోరాటాలలో ప్రజల భాగస్వామ్యులు కావాలని కోరారు.

## 33వ వార్డులో జగనన్నే మా భవిష్యత్



**కావలి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** కావలి పట్టణ 33వ వార్డులో ఇన్‌చార్జ్ అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా ఆధ్వర్యంలో శనివారం 'జగనన్నే మా భవిష్యత్-మా నమ్మకం నీవు జగనన్న' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి కరపత్రాలు, స్టిక్కర్లు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అమరా మాట్లాడారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు 33వ వార్డులో 5వ రోజు ప్రచార కార్యక్రమం చేపట్టామన్నారు. పట్టణం, నియోజకవర్గ అభివృద్దికి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో 30 వేల పైచిలుకు మెజార్టీతో మూడో సారి ముచ్చటగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి విజయం సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కన్వీనర్ పెసల వెంకటేశ్వర్లు, వైసిపి నేతలు చిల్లర నరసింహారావు, రాగం రమాదేవి, గృహ సారధులు దారా సునీత, బైరవరపు సునీత, మెంటా వెంకట సత్యనారాయణ, మంచికలపాటి లక్ష్మిబాయి, గుంట్ల చెంగల్‌రావు, పైడా లక్ష్మిపతి, కాస విజయ్, వాలంటీర్లు కాసుల విజయ, దారా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా జగనన్న మా నమ్మకం కార్యక్రమం



**వలేటివారిపాలెం ఏప్రిల్ 15, ప్రభాతవార్త:** దాపరికం లేని పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని వలేటివారిపాలెం ఉపసర్పంచ్ వైసీపీ సీనియర్ నేత గురిజాల కిష్టయ్య అన్నారు. వైఎస్సార్ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు గ్రామంలో ఈ నెల 7వ తేదీనుంచి మంగలపాలెం, గాందినగర్, బీసీ కాలనీ ఎస్సీ కాలనీల్లో "జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని" ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి కుటుంబసభ్యులతో కలియ తిరిగారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నేతలు పరిటాల వీరాస్వామి, కట్టా హనుమంతరావు, గుత్తా గోపి, గుత్తా ఆంజనేయులు, పరిటాల సింగయ్య, బీసీనేతలు కుంబాల క్రాంతికు మార్, దాసరి సింహాద్రి నలగట్ల బ్రహ్మయ్య, గాలం నాగేశ్వరరావు తదితరులు ఐక్యంగా గ్రామంలో పర్యించి ప్రభుత్వ పథకాలు, ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి నాయకత్వలక్షణాలు వలన ఒనగూరే ప్రయోజనాలు వివరిం చారు. రాష్ట్రంలో సుపరిపాలన జగనన్నే వల్లే సాధ్యమవుతుందన్నారు. ఇందుకు నిదర్శనమే ఈ నాలుగేళ్ల సంక్షేమ పాలన అన్నారు. ఆయా గ్రామాల సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, స్దానిక వైసీపీనేతలు ఇంటింటికి వెళ్లి స్దానిక ఎమ్మెల్యే నేతృత్వంలో జగనన్న ప్రభుత్వాన్ని బలపరచాల్సిన అవసరము ఎంతైనా ఉందన్నారు. గత నాలుగేళ్లలో ప్రతి ఇంటికి లక్షలాది రూపాయలు ప్రతిఫలాల్ని వివిద పథకాల రూపంలో అందచేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమాభివృద్ది పలాలను చూసే రానున్న ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## యర్రంరెడ్డిని సన్మానించిన డిఎల్‌డిఎ చైర్మన్ విజయ్‌కుమార్



**బుచ్చి ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం వైసిపి సీనియర్‌నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి రాష్ట్ర డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. యర్రంరెడ్డి సతీమణి స్వర్ణమ్మ వవ్వేరు బ్యాంకు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్బంగావారు గోవర్దన్‌రెడ్డి స్వగ్రహంలో ఆయనను కలిసి శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, లఘంతోటి మస్తానయ్య, వల్లూరు రాఘవరెడ్డి తదితరులున్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

**నెల్లూరు ఏప్రిల్ 15, ప్రభాతవార్త-వైద్యం:** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజను, వావిలేటిపాడులో ఉన్న మస్జిద్-ఏ-గౌసియాలో శనివారం జరిగిన ఇఫ్తార్ విందులో ముస్లిం మతపెద్దలతో కలిసి నెల్లూరు రూరల్ నియోజకవర్గ శాసనసభ్యుడు కోటంరెడ్డి. శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌ఎల్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సమీ హుస్సేనీ, స్థానిక నాయకులు జయవర్ధన్, ప్రభాకర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు షంషుద్దీన్, రహమాన్, అప్సర్, మహబూబ్‌బాష, రఫీ, సమీ, గౌస్, అన్సర్‌బాష, బషీర్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.పిని కలసిన జనసేన ప్రధానకార్యదర్శి



**నెల్లూరుక్రైమ్, ఏప్రేల్15, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లాకు ఎస్.పిగ నియమితులైన తిరుమలే శ్వరరెడ్డిని మర్యాదపూర్వకంగ నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోజనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కలసి పుష్పగుచ్చం అందించారు. ఈసందర్బంగ ఎస్.పితో కిషోర్ పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగ ప్రశాంతతకు మారుపేరైన నెల్లూరు జిల్లాలో రోజురోజుకు అసాంఘిక కార్యకలాపాలు నేరాలు ఎక్కువవుతున్నాయనివాటిని నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. నగరం శివారు ప్రాంతంలో కొంతమంది యువకులు విలాసాలకు అలవాటుపడి మత్తుకు బానిసౌతున్నారని వాటిని అరికట్టేందుకు ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవసరం వుందని తెలిపారు. నెల్లూరు నగరానికి మణిహారంగ వున్నటువంటి నెక్లెస్‌రోడ్‌లో సాయంకాల సమయంలో కొంతమంది ఆకతాయిలు కొంతమంది మహిళలను అసభ్య పదజాలంతో వేధిస్తున్నారని, కొన్ని సమయాలలో అటుగా వెళ్ళే వాహనదారులపై దాడులుకూడా జరిగిన సంఘటనలు జరుగుతున్నాయని ఇలాంటి వాటిపై నిఘావుంచాలని కోరారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం ఎమ్మెల్యే రాక

**వలేటివారిపాలెం ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** వైఎస్సార్ రాష్ట్రకమిటీ పిలుపు మేరకు సోమవారం మండలంలోని అంకభూపాలపురంలో నిర్వహించే "జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో స్దానిక శాసనసభ్యులు ఎం.మహీధర్‌రెడ్డి పాల్గొననున్నట్లు వైసీపీ నేతలు పరిటాల వీరాస్వామి, అనుమోలు వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో వైసీపీ నేతలు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 7గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా వారు ప్రజలకు అభిమానులకు, వైసీపీ కార్యకర్తలకు నాయకులకు విజ్ఞప్తిచేశారు.

## పొగాకు రైతును ఆదుకోండి



**కలిగిరి, ఏప్రేల్15, ప్రభాతవార్త:** మెట్టప్రాతంలో బంగారంలాటి మేలురకం పొగాకు పంట పండిస్తున్న అన్నదాతను ఆదుకోవాలల్సిన అవసరం ఎంత్తైనా ఉందని తెలుగుదేశంసార్టీ ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు తెలిపారు. శనివారం కలిగిరిలోని పొగాకు బోర్డును సందర్శించిన బొల్లినేని అక్కడి పొగాకు రైతులతో మాట్లాడడం జరిగింది. ఈసందర్బంగా రైతులు మాట్లాడుతూ ఆరుతడిపంటలైన పొగాకుపంట ఈ ప్రాంతరైతులు కష్టమైనా అధికపెట్టుబడులు పెట్టినా ఇష్టంగా పండిస్తామన్నారు. అయితో పొగాకు పంటకు అధిక పెట్టుబడులు పెట్టినా ఒక్కోసారి పంట చేతికి రాదన్నారు. దీనికితోడు వర్షాలుఇటీవల కాలంలో కురవడంతో చాలా తోటలు దెబ్బతిన్నాయన్నారు. పొగాకు పంటకూడా అనుకున్నంత స్దాయిలో దిగుబడులు రాలేదన్నారు. బ్యారన్‌కర్చులు కూడాపెరిగాయన్నారు. ఇంతచేసి కష్టపడి ఉన్న పొగాకును అమ్మకానికి తెస్తే పెట్టుబడులకు తగ్గ రేటు రావడంలేదని రైతులు బొల్లినేని దృష్టికి తెచ్చారు. అనంతరం ఇవేఖరులతో మాట్లాడిఆన రామారావు రైతులు అధిక కర్చులకు ఓర్చి మేలురకం నొగాకు ఈ ప్రాతంలో పండించడం జరిగిందన్నారు. ధర విషయంలో ప్రభుత్వంరైతులతు గిట్టుబాటు ధర కల్పించాన్నారు. రైతులు ఆదుకోకపోతే అన్నదాత న్న పదానికి అర్దముండదన్నారు. ఇదేవిషయం కలిగిరి పొగాకు బోర్డు అధికారులతోనూపొగాకు కొనుగోలు చేసే కంపెనీల ప్రతినిదులతోనూ మాట్లాడడం జరిగిందన్నారు. అధికారులు ,కొనుగోలు దారులు సహృదయంతో రైతులను ఆదుకోవాలన్నారు. బొల్లినేని వెంట తెల్లపాడు సుబ్బారావు, పూసాలవెంగప నాయుడు, అక్కపనాయుడు, చాగంటి జైరామిరెడ్డి, చీమ తాతయ్య , రైతు సంఘనాయకులు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## రాజీవ్‌గాంధీ కాలనీలో పర్యటించిన ఎంపీ ఆదాల



**నెల్లూరు సిటీ, ఏప్రిల్15, ప్రభాతవార్త:** నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి 18వ డివిజన్లోని రాజీవ్‌గాంధీ కాలనీలో మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమపథకాల పట్ల స్థానికులు సంతృప్తిని వ్యక్తం చేశారని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సంక్షేమ పథకాల అమలు తీరుతో పాటు లోటు పాట్లను తెలుసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అని తెలిపారు. మా నమ్మనం నువ్వేజగన్ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు స్టిక్కర్లు అంటించి, మిస్‌కాల్ ఇచ్చారు. కార్యక్ర మంలో విజయడైరీ చైర్మన్ రంగారెడ్డి, కార్పొరేటర్లు మూలే విజయభాస్కర్‌రెడ్డి, ఆశోక నాయుడు, ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, జడ్పిటిసి మల్లు సుధాకర్‌రెడ్డి, వైసీపీ నేతలు స్వర్ణవెంకయ్య ,కోటేశ్వర్‌రెడ్డి, మొయిళ్ల సురేష్‌రెడ్డి, పాశంశ్రీనివాసులు, నన్నపురెడ్డి పెంచల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోనుపల్లి ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన రాష్ట ఎస్.ఎస్.ఎ జెడి



**గోనుపల్లి(రాపూరు), ఏప్రిల్15ప్రభాతవార్త:** మండలంలోని గోనుపల్లి గ్రామంలో వున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం రాష్ట సర్వశిక్షా అభయాన్‌జాయింట్ డైరెక్టర్ వాసుదేవ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జెడి పాఠశాలలో మద్యాహ్న భోజనం నాణ్య త, పరిశుభ్రత, వంటశాల పరిశరాలను, వంటగ దిని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క అన్‌లైన్ షూ కొలతలు, మనం గ్రిడ్ పెపర్‌పై తీసుకున్న కొలతలు, భౌతికంగా సరిచూశారు. ఎటువంటి తేడాలు లేకుండా కొలతలు నమోదు చేసిన ఉపాధ్యాయిని భాగ్యలక్ష్మిని ఆయన అభినందించారు. ఈ పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులుపాఠశాల ఉన్నత పాఠశాలగా మార్చేందుకు చేసిన కృషి అభినందనీయమన్నారు. పాఠశాలలో క్షేత్రస్థాయిలో అమలుచేస్తున్న విధానాలను ఆయన ప్రత్యేకంగా ప్రశంశించారు. అనంతరం ఇటీవల జరిగిన క్విజ్ పోటీలలో అత్యంతప్రతిభను కనపరిచిన హేమలత(9వ తరగతి ), టీమ్ ఇ సభ్యులకు రూ.500 ప్రోత్సహక బహుమతిని అందజేశారు. రాబోయే సంవత్సరం 10 వతరగతికి వచ్చే విద్యార్థులు కష్టపడి చదివి మంచి పలితాలు సాధించి పాఠశాలకుమంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేంద్ర కుమార్, ఉపాధ్యాయులుశ్రీనివాసులు, పరంధామయ్య, ప్రసాద్, రాజేశ్వరీ, భాగ్యలక్ష్మీ, కుమారి లక్ష్మీ విజయ పెనుబర్తి సిఆర్‌పి నరసింహులు, యండియం శంకరమ్మ, ఆయా ఆదిలక్ష్మీ, వాచ్‌మెన్ నరసింహులు వున్నారు.

## కోనలో వైభవంగా నృసింహుని నిత్య కళ్యాణం



**పెంచలకోన(రాపూరు), ఏప్రి ల్15 ప్రభాతవార్త:** ప్రముఖపుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం వైభవంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అబిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజులు నిర్వహి ంచారు. అనంతరం ఉదయం 9.30 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి అమ్మ వార్లను ప్రత్యేకంగా అలంకరించి వేదపండితులు, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మద్య స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రంస్వామి వారిని ప్రత్యేకంగా ఆలంకరించి తిరుచ్చిపై వుంచి బోయిలు మొసుకుంటూ వచ్చి స్వామి వారి సహస్ర దీపాలంకరణమండపంలో వుంచి వేదపండితులు స్వామి వారికి ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారినిదర్శించుకొని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన, వసతి ఏర్పాట్లను ఆలయ ఇఒ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఇతర సిబ్బందివర్యవేక్షించారు.

## 2023 పాలిసెట్‌కు ఉచిత కోచింగ్

**కావలి రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** పాలిసెట్ 2023 ప్రవేశ పరీక్షకు ఉచిత కోచింగ్ కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకులు ఇవ్వడం జరుగుతుందని కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుశీల్‌కుమార్ ప్రియా తెలిపారు. ఈ కోచింగ్ ఈ నెల 17వ తేది మొదలవుతుందని తెలిపారు. కోచింగ్ తరగతులు కావలి విశ్వోదయ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాలిటెక్నిక్ అడ్మిషన్లకు సంబంధించి ప్రవేశ పరీక్ష పాలిసెట్-2023 మే 10వ తేది రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని తెలిపారు. దీనికి దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 30వ తేది ఆఖరు తేది అని తెలిపారు. ఆన్‌లైన్‌లో గానీ కావలి రుద్రకోటకు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. లేదా నెట్ సెంటర్ ద్వారా కూడా చేసుకోవచ్చునని తెలిపారు. పరీక్ష ఫీజు ఒసి/బిసిలకు 400 రూపాయలు, ఎస్సీ, ఎస్టీలకు 100 రూపాయలు అని తెలిపారు. మొదటి సారిగా ఈ పరీక్షకు కావలిలో ఒక పరీక్షా కేంద్రంగా అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. కావున కావాల్సిన అభ్యర్థులు కావలిని పరీక్షా కేంద్రంగా ఎంపిక చేసుకోవచ్చునని తెలిపారు. మిగిలిన వివరాలకు 9949022772 ,9849203455, 8309434196,94990079526 సెల్ నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

## కలెక్టర్‌ని కలిసిన జెడ్పీనచైర్‌పర్సన్



**నెల్లూరు అర్బన్, ఏప్రిల్ 15 ,ప్రభాతవార్త:** జిల్లా ప్రజాపరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మరియు వైయస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి డిసిసిబి మాజీ చైర్మన్‌ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా నియమితులైన యం. హరినారాయన్ మర్యాదపూర్వకంగాకలిశారు.

## మాలకొండ ఆదాయం రూ.6.6లక్షలు



**వలేటివారిపాలెం ఏ ప్రిల్ 15, ప్రభాతవార్త:** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించు కున్నారు. ఈ శనివారం సా ్వమివారికి రూ.6,62,901లు మేర ఆదాయం సమకూరింది. ఆలయ ప్రధాన అర్చకులు గౌరిశంకర్, నరసింహా చార్యులు భక్తులకు తీర్దప్రసాదాలు అ ందచేశారు. భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తర పూజల వలన రూ.4,800లు, కుంకుమార్చన పూజల ద్వారా రూ.23,200లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.29,400లు, వాహనపూజల వలన రూ.2,520లు, ప్రత్యేకదర్శనం రూ.1,61,900లు, స్దలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.1,140లు, రూముల అద్దెలు రూ.27,120లు, కవర్లు అమ్మకం వలన రూ.6,900లు, అన్నదానం నిమిత్తం రూ.1,93,488లు లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,76,085 లు, విరాళాలు వలన రూ.35,348లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు. ఆలయ ఏసీ కె.బి శ్రీనివాసరావు భక్తుల దర్శన ఏర్పాట్లును పర్యవేక్షించారు. 6న స్వామివారి జయంతి ఉత్సవంఈనెల 6వ తేదీనీ స్వామివారి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి స్దానిక శాసనసభ్యులు ఎం.మహీదర్‌రెడ్డితోపాటు పలువురు ప్రముఖులు హాజరుకానున్నారు. ఈ నేపద్యంలో సుమారు 30వేల మంది భక్తులకు పైగా హాజరవుతారని అంచనావేస్తున్నారు. వీరికి సరిపడా వసతుల కల్పనలో అధికారులు నిమగ్నమైనారు. చెంచునాటకం, హరిశ్చంద్ర తదితర సాంస్కృతిక ప్రధర్శనలు ఏర్పాటుకు సమాయత్తమవుతున్నారు.

## అగ్ని ప్రమాదాలపై ఆర్టీసి కార్మికులకు అవగాహన



**రాపూరు, ఏప్రిల్15ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసి జాగ్రత్తలపై శనివారం రాపూరు ఆర్టీసి డిపోలోని కార్మికులకు అగ్నిమాపక శాఖాధికారి కుప్పయ్య, ఆర్టీసీ డిపో మేనేజర్ అనీల్ కుమార్‌తో పాటు, అగ్నిమాపక సిబ్బందితో కలసి అవగాహన కల్పించారు. జాతియ అగ్నిమాపక వారోత్సవాలలలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారంఅందించడం ద్వారా ఆస్తి నష్టం, ప్రాణ నష్టం నివారించవచ్చని తెలిపారు. అనంతరం అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడుతీసుకోవలసిన జాగ్రత్తలపై కరపత్రాలను ప్రజలకు కనపడేలా ఆర్టీసి బస్టాండ్‌లో గోడలకు అంటించారు. ఈ కార్యక్రమంలోఅగ్నిమాపక సిబ్బంది, ఆర్టీసి కార్మికులు పాల్గొన్నారు.

## జగనన్న ఇళ్ళ నిర్మాణాలలో అలసత్వం, ఆలస్యం తగదు



**కావలి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాకరంగా చేపట్టిన నవరత్నాలు పేదలందరికి ఇళ్ళు నిర్మాణాలలో అలసత్వం, ఆలస్యం తగదని కావలి ఆర్డీవో శీనానాయక్ హెచ్చరికలు చేశారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో శనివారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జగనన్న ఇళ్ళ లక్ష్యాల్ని యుద్ధప్రాతిపదికన సాధించి లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. హౌసింగ్, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో లబ్దిదారుల సహకారంతో ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో హౌసింగ్, మున్సిపల్, రెవెన్యూ, కావలి రెవెన్యూ డివిజన్‌లోని ఎంపిడివోలు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి



**రాపూరు, ఏప్రిల్ 15ప్రభాతవార్త:** మండలంలో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని రాపూరు మండల గృహ నిర్మాణ శాఖ ఎఇ జి.రామకృ ష్ణకోరారు. శనివారం ఆయన రాపూరు మండల పరిషత్ కార్యలయంలో సచి వాలయాల సహాయక ఇంజనీరింగ్ సిబ్బందితోసమావేశం నిర్వహించారు. ఈ సందరర్బంగా ఆయన మాట్లాడుతూ రాపూరు మండలానికి సంబందించి జగనన్నలే అవుట్‌లలో నూడా ద్వారా 641 గృహాలు మంజూరు కావడం జరిగిందన్నారు. దీంతో పాటు పి.యం.ఎ.వై కింద944 గృహాలు మంజూరై వున్నాయని తెలిపారు. ఈ గృహాలకు సంబందించి లబ్దీదారులు త్వరితగతిన నిర్మాణాలుచేసేలా చూడాలన్నారు. ఇళ్ళు నిర్మించుక్కు వారి వివరాలను ఎప్పటికప్పుడు జియో ట్యాగింగ్ చేయడం ద్వారా బిల్లులువెంటనే చెల్లించేందుకు అవకాశం వుంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పలువరు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు వున్నారు.

## వైసిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ భార్గవ్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలి



**కావలి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** తప్పుడు వీడియోలు, మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పెడుతున్న వైసిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ సజ్జల భార్గవ్‌రెడ్డిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి వెంటనే చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ కావలి దళిత నేతలు డిమాండ్ చేశారు. కావలి టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్‌రావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, కావలి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, మాజీ కౌన్సిలర్ చిన్ని, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు అక్కిలిగుంట సూరి, చిన్నా తదితర టిడిపి నేతలు పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబుపై తప్పుడు రాతలు రాస్తున్నటువంటి సాక్షి దినపత్రిక, మార్ఫింగ్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్న సజ్జల భార్గవ్‌రెడ్డిపై కఠిన చర్యలు గైకొనాలని డిమాండ్ చేశారు.

## త్వరితగతిన ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేయాలి



**వెంకటాచలం ఏప్రిల్ 15 ప్రభాతవార్త:** సచివాలయాలు వారిగా మంజూరు అయిన గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అస్టింట్‌లకు తహశీలార్ద్ పి,కృష్ణ సూచించారు శనివారంలో తహశీల్దార్ కార్యలయంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ, వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అస్టింట్‌లతో సమీక్ష నిర్వహిం చారు. ఇప్పటి వరకు గ్రామలు వారిగా ఎన్ని నిర్మాణాలు పూర్తి చేశారో వివరాలపై అరాతీశా రు. కాంట్రక్టర్లుతో లబ్దిదారులను సమన్వయ చేసుకోని మంజూరైన గృహలను ఇచ్చిన టైంకు పూర్తి చేయలన్నారు. ప్రభుత్వ ఇసుక సిమెంట్ స్టీల్ అందజేస్తుందని ప్రతి లబ్దిదారుడు గృహ నిర్మాణాలు పూర్తి చేయాల న్నారు. ఈకార్యక్రములో మండలంలోని ఇంజనీరింగ్ అస్టింట్‌లు గృహ నిర్మాణ వర్క్ ఇన్స్‌క్టర్లు పాల్గొన్నారు.

## కమిషనర్‌ను కలిసిన జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్15, ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్‌కు నూతన కమిషనర్‌గా వికాస్ మర్మత బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో కమిషనర్‌ఛాంబర్‌లో శనివారం ఆయనను జనసేన పార్టీ తరుపున జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పుష్పగుచ్చంతో కలిశారు. స్థానిక సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండి సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తామని కమిషనర్‌ను కోరారు. స్పందించిన కమిషనర్ ప్రజాసేవ చేయడానికి మించిన బాధ్యత ఏమీలేదని దానికోసమే మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ఏదైనా సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సత్వరం పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ముదిరాజ్ సాధికార సమితి సభ్యులుగా చెంచయ్య, సురేంద్రబాబు



**నెల్లూరు ఏప్రిల్ 15. ప్రభాతవార్త-వైద్యం:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా. చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు. అచ్చెన్నాయుడుల ఆదేశాల మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన గుద్దేటి. చెంచయ్య, చిట్టేటి. సురేంద్రబాబులను నెల్లూరు జిల్లా ముదిరాజ్ సాధికార సమితి సభ్యులుగా నియమించినట్లు తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్. అబ్దుల్‌అజీజ్ శనివారం ఒ ప్రకటనలో తెలియచేశారు.

## జగనన్న లేఅవుట్లలో పక్కా గృహాల నిర్మాణాలపై సమీక్ష



**బిట్రగుంట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త** బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జగనన్న లేఅవుట్లలో పక్కాగృహాల నిర్మాణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలోని 16 గ్రామ సచి వాలయాల పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడివో ఆర్.గోవిందరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జగనన్న లేఅవుట్లలో పక్కా గృహాల నిర్మాణాల్ని లబ్దిదారులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటి వరకు ఆయా సచివాలయాల వారీగా లేఅవుట్లలో నిర్మాణాల పురోగతిపై చర్చించారు. ఇంజనీరింగ్, డిజిటల్, వెల్ఫేర్ అసిస్టెంట్లు గ్రామ వార్డు వాలంటీర్ల ద్వారా లబ్దిదా రులతో సమావేశమై వారికి ఎదురవుతున్న ఇబ్బందులను మండల శాఖ అధికారులకు తెలియజేసి నిర్మాణాలు పూర్తి చేసేలా సహకరించాలని సూచించారు. సమావేశంలో ఇవోపిఆర్‌డి సి.హెచ్.శ్రీదేవి, హౌసింగ్ ఎఇ వెంకటయ్యలు పాల్గొన్నారు.

## మట్టి నమూనాల సేకరణపై శిక్షణా కార్యక్రమం



**కావలి రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త** కావలి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయ కులకు మట్టి నమూనాల సేకరణపై సంబంధిత మండలాల్లో శిక్షణా తరగతులు నిర్వహించారు. అందులో భాగంగా శనివారం కావలి మండలంలో ఎడిఏ కె.కన్నయ్య, మండల వ్యవసాయాధికారిణి ఎ.లలితలు గ్రామ వ్యవసాయ సహాయ కులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పంట కోతలు అయిపోయినందున రైతుల పొలాల్లో మట్టి నమూనా సేకరించే పద్దతులు తెలియజేయడం జరిగిందన్నారు. పొలం గట్ల నుండి ఆరు అడుగుల లోపల నమూనాలు సేకరించకూడదని, చెట్ల నీడన పొలంలో నమూనాలు తీయరాదని, పశువుల ఎరువు వేసిన ప్రాంతాల్లో నమూనాలు సేకరించరాదన్నారు. పంటలు వేసే పొలాల్లో ఆరు అంగుళాల లోపల, ఉద్యాన పంటలకు ఆరు అడుగుల లోతు వరకు మట్టి నమూనాలు సేకరించాలన్నారు. నమూనాల ఫలితాలను బట్టి ఎరువుల వాడకం, సిఫారసు చేసే విధానం, సమస్యాత్మక నేలలకు అనగా ఆమ్ల,క్షార నేలలకు జిప్సం, సున్నం వేయు పద్దతులను వివరించారు. అనంతరం రైతుల పొలాల్లో నమూనాలు సేకరించే పద్దతులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జలజీవన్ మిషన్ పనులు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, ఏప్రిల్ 15ప్రభాతవార్త :** కోవూరు ఆర్‌డబ్ల్యూఎస్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ప్రస్తుతం జరుగుతున్న జలజీవన్ మిషన్ పనులు మరింత వేగవంతం కావాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్ అన్నారు. కోవూరులోని డీఈ కార్యాలయంలో శనివారం ఆయన సబ్‌డివిజన్ పరిధిలోని ఏఈలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం కింద చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలతో పాటు సకాలంలో పూర్తయ్యేలా సబ్ డివిజన్ పరిధిలోని ఏఈలు ప్రత్యేక చొరవ తీసుకో వాలన్నారు. ప్రధానంగా ప్రజలు కూడా ఈ పథకం కింద చేపట్టే పనులపై అవగాహన కల్పించేలా చూడాల న్నారు. ఈ సమీక్షలో ఏఈలు జగదీష్, వినయ్, హజరత్తయ్య, తదితరులు ఉన్నారు.

## గొల్లపల్లిని సన్మానించిన రాధన్న



**కోవూరు, ఏప్రిల్ 15ప్రభాతవార్త :** ఏపీఎల్‌డీఏ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గొల్లపల్లి విజయ్‌కుమార్‌ను శనివారం కోవూరులోని డీఎల్‌డీఏ కార్యాలయంలో కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి కలిసి శాలువా పుష్పగుచ్ఛంతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ బి. నాగరాజు, బి. ఆంజనేయులు, సచివాలయ కన్వీనర్ నాగరాజు, తదితరులు ఉన్నారు.

## అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన



**వింజమూరు, ఏప్రిల్15ప్రభాతవార్త:** అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 2వరోజు అగ్నిమాపక కేంద్ర ఇన్‌చార్జ్ ఫైర్ అధికారి జయరామయ్య ఆధ్వర్యంలో వింజమూరు బస్టాండ్ , సూర్యథియేటర్ సమీపంలో అగ్నిప్రమాదాల నివారణకు అవగాహనా సదస్సును నిర్వహించారు . విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన కలిగే ప్రమాదాలను ఎలా నివారించాలో తెలిపారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు ధైర్యంగా ప్రమాదాన్ని ఎదుర్కోవాలన్నారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు 101, 08629 249101 నెంబర్‌కు ఫోన్‌చేసి సమాచారం తెలియజేయాలన్నారు.

## ఎస్పీతో అబ్దుల్ అజీజ్ భేటీ



**నెల్లూరుక్రైమ్, ఏప్రేల్15, ప్రభాతవార్త:** నగరంలోని పోలీస్‌కార్యాలయంలో ఎస్.పి డాక్టర్ కె తిరుమలేశ్వరరెడ్డిని నెల్లూరు టి.డి.పి పార్లమెంట్ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్ అజీజ్ కలసి అభినందించారు. ఈసందర్బంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో టి.డి.పి కార్యకర్తలపై నాయకులపై అక్రమంగా కేసులు బనాయించి వారిని ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. కొన్ని ఘటనలలో కొంతమంది పోలీసులు కూడా వై.సి.పి నాయకులకు అండగా ఉంటూ ప్రజలను అన్యాయంగా బాధలు పెడుతున్నారని వాపోయారు. ఇలాంటి ఘటనల్లో జిల్లా ఎస్పీగా అన్ని కోణాలలో విచారించి బాధితులకు న్యాయంచేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రాజానాయుడు, జలదంకి సుధాకర్, బొమ్మి సురేంద్ర, షాకీర్‌ఖాన్, గుమ్మడి రాజాయాదవ్, మునిరెడ్డి, శ్రీనివాసులు, సురేందర్‌బాబు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి మూలవిరాట్ విగ్రహం తయారీ ప్రారంభం



**వింజమూరు, ఏప్రిల్15ప్రభాతవార్త:** వింజమూరులోని మద్దూరు పాపిరెడ్డి నగర్‌లో శ్రీవేదగాయత్రి ఆలయ ప్రాంగణంలో నిర్మాణమైన అయ్యప్పస్వామి ఆలయంలో ప్రతిష్టించేందుకు పంచలోహ విగ్రహాలతో మూలవిరాట్‌ను తయారుచేసేందుకు శనివారం అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప భక్త బృందం ఆధ ్వర్యంలో ప్రారంభించారు. దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధి చెందిన తమిళనాడులోని కుంభకోణం వారిచే మూలవిరాట్ తయారీకి ప్రత్యేక బట్టీ ఏర్పాటు చేసి మూలవిరాట్ తయారీని ప్రారంభించారు. విగ్రహ తయారీ ప్రారంభానికి ముందు శాస్త్రోక్తంగా పూజాకార్యక్రమాలను నిర్వహించి భక్తులు సమర్పించిన బంగారు, వెండి, నగదు , వస్తువులను స్వీకరించారు.

## మట్టినమూనాల సేకరణపై శిక్షణ



**సైదాపురం ఏప్రిల్ 15 ప్రభాతవార్త** స్థానికి వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయశాఖ అసిస్టెంట్లకు, ఉద్యానవన శాఖ అసిస్టెంట్లకు మట్టి నమూనాల సేకరణపై వ్యవసాయ శాఖాధికారిణి హైమావతి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతుల పొలాలలోని భూమికి సంబంధించిన మట్టినమూలాను సేకరించి వాటిని ల్యాబ్‌కు పంపి ఆ భూమికి సంబంధించిన ఎరువులను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## సొసైటీ అధ్యక్షుడిగా శివకుమార్



**సైదాపురం ఏప్రిల్ 15 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సైదాపురంలోని సొసైటీ అధ్యక్షులుగా అనంతమడుగు గ్రామానికి చెందిన బోగినేని శివకుమార్‌ని నియమించినట్లు ఉత్తర్వులు వచ్చాయని సిఇఒ శ్రీనివాసరావు తెలిపారు. సొసైటీ సభ్యులుగా పి. నాగరాజు, గజ్జలశివారెడ్డిలను నియమించడం జరిగిందని సిఇఒ తెలిపారు.

## 21న జెడ్పీ ఏడు స్థాయి సంఘ సమావేశాలు

**నెల్లూరు అర్బన్, ఏప్రిల్15, ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ ఏడుస్థాయి సంఘా సమావేశాలను తేదీ 21.04.23న నూతనజిల్లా ప్రజా పరిషత్ సీఈవో బి.చిరంజీవి ఓ ప్రకటనలో తెలిపారు. కావున సంబంధిత సభ్యులు, జిల్లాస్థాయి అధికారులు తప్పక హాజరు కావాల్సిందిగా తెలిపారు.

## కలికి నివాసం వద్ద ఎమ్మెల్యే దంపతులకు అపూర్వ స్వాగతం

**కావలి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త** కావలి పట్టణ 4వ వార్డులో వైసిపి నేత, రెడ్‌క్రాస్ బాధ్యుడు, కావలి ఏరియా వైద్యశాల అడ్వయిజరీ కమిటీ బాధ్యుడు కలికి శ్రీహరిరెడ్డి నివాసానికి శనివారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి దంపతులు విచ్చేశారు. వారికి అపూర్వస్వాగతం పలికి సత్కరించారు. కలికి శ్రీహరిరెడ్డి, కలికి శ్రీలత, కలికి శ్రీపవన్, కలవకూరి సుగుణకుమార్‌రెడ్డి, అనుపమాదేవి, పవన్ శశిధర్ కుటుంబాల వారు ఎమ్మెల్యే దంపతులకు ఘనస్వాగతం పలికారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఈ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రముఖ బిల్డర్లు అయిన కలికి శ్రీహరిరెడ్డి, కలవకూరి సుగుణకుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో 400 మందికి హైటిఫిన్ ఏర్పాటు చేసి ఎమ్మెల్యే దంపతుల ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు జనిగర్ల మహేంద్ర యాదవ్, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, శ్రీశైలం దేవస్థానం బోర్డు సభ్యుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, పొనుగోటి అనూరాధ, అయ్యవారు కృష్ణారెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, షాహుల్ హమీద్, సిఎస్ డిటి పొనుగోటి వెంకట్రామిరెడ్డి, బాలాజీ హైరర్స్ అధినేత బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కామంచి సుబ్బారావు, ఎన్.యం.కె. నాయుడు, గాదంశెట్టి వేణు, ఈతముక్కల చందురెడ్డి, కుందుర్తి సోదరులు, వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమశిలలో మానమ్మకం నువ్వే జగనన్న



**అనంతసాగరం, ఏప్రిల్15ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల ప్రాజెక్ట్ కాలనీలో శనివారం గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహం చారు. గడపగడపకు వెళ్ళి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి కుటుంబ సభ్యులకు వివరించారు. గ్రామ సచివాలయ కన్వీనర్లు బట్రెడ్డి పోలిరెడ్డి, ముక్కు మస్తాన్‌గౌడ్, గుండుబోయిన సరస్వతి, గృహసారథులు పెంచలయ్య, సుశీల , వాలంటీర్లు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో టిడిపికి దిమ్మతిరిగే షాక్ ఇవ్వనున్న ప్రజలు



**కావలి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మరోసారి దిమ్మతిరిగే షాక్ ఇచ్చేందుకు ప్రజలు సంసిద్దంగా వున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి హెచ్చరికలు చేశారు. కావలి పట్టణ 3వ వార్డులో వైసిపి వార్డు ఇన్‌చార్జ్ మండలి కృష్ణారావు ఆధ్వర్యంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం ప్రచార కార్యకమం జరిగింది. ఇంటింటికి ఎమ్మెల్యే వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు అందజేశారు. ప్రతి ఇంటికి, ప్రతి సెల్‌కు స్టిక్కర్లు అతికించారు. అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈసారి ఎన్నికలలో టిడిపి సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతుందన్నారు. ఈసారి కావలి నియోజకవర్గంలో 25 వేలకు పైబడి మెజార్టీ తనకు ఇచ్చేందుకు ప్రజలు సిద్దమయ్యా రన్నారు. కావలి పట్టణంలోని సచివాలయాలకు 40 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. రానున్న ఎన్నికలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పెద్ద మెజార్టీతో విజయం సాధిస్తారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రజల ఆదరిస్తున్నారన్నారు. కావలి పట్టణ అభివృద్దిని అన్ని రంగాల్లో పరుగులు తీయిస్తున్నామన్నారు. అర్హులైన వారందరికి జగనన్న ఇళ్లు, సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తున్నామన్నారు. రామాలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జనిగర్ల మహేంద్ర యాదవ్, పొనుగోటి అనూరాధ, కలికి శ్రీహరిరెడ్డి, అయ్యవారు కృష్ణారెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డి, షాహుల్ హమీద్, షేక్ నాయబ్ రసూల్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శనగల కొనుగోలుకేంద్రం ప్రారంభం



**వరికుంటపాడు, ఏప్రేల్15, ప్రభాతవార్త:** స్థానిక సొసైటి కార్యాలయ ఆవరణలో పచ్చిశనగల కొనుగోలు కేంద్రా న్ని సొసైటి అధ్యక్షులు కామేపల్లి వెంకటరత్నం ప్రారంభిం చారు. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్ణయిం చిన మద్దతుధరకు శనగలు కొనుగోలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. నాణ్యత కలిగిన శనగలను మాత్ర మే కొనుగోలు చేస్తామని మార్క్‌ఫెడ్ అధికారి తెలిపారు. ఈసందర్బంగ సొసైటి అధ్యక్షుడు కామేపల్లి మాట్లా డుతు దలారులను నమ్మి మోసపోకుండ రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. ఈకార్యక్రమంలో ఎ.ఒకిరణ్, మార్క్‌ఫెడ్ మేనేజర్ పవన్‌కుమార్, సొసైటి సి.ఇ.ఒ ఎం రత్తయ్య, వై.సి.పి నాయకులు రాయవరపు మధు, సహకార బ్యాంక్ మేనేజర్ సురేందర్‌రెడ్డి, వి.ఎ.ఎలు శారధ, చంద్రశేఖ ర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలలో నిత్యపూజలు చేసేందుకు కృషి



**వరికుంటపాడు, ఏప్రేల్15, ప్రభాతవార్త:** చిన్నా పెద్ద అనే తేడాలేకుండ ప్రతి ఆలయంలో ధూప ,దీప నైవేద్యాలు పెట్టేందుకు ప్రతివక్కరు కృషి చేయాలని సనాతన ఫౌండేషన్ సభ్యులు షరాపు అక్కీనారాయణ తెలిపాడు. శనివారం స్థానిక శివాలయంలో ఆలయ అర్చకులకు అవసరమైన పూజా సామగ్రిని అందజేశారు. అలాగే గంగమ్మ తల్లి ఆలయం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాలకు కూడా పూజా సామగ్రిని అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సభ్యులు చల్లగాలి వెం కటమోహన్, సంచి బోయిన మధుకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు



**వరికుంటపాడు, ఏప్రేల్15, ప్రభాతవార్త:** మండలంలో వున్నటువంటి వాహనదారులు నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవని ఎస్.ఐ విజయశ్రీనివాస్ అన్నారు. ట్రాక్టర్లు, ఆటోలలో ప్రయాణించే సమయంలో ఎక్కువమంది లౌడ్ స్పీకర్లు, టేపురికార్డులు వినియోగి సున్నారని వారు వెంటనే వాటిని తొలగించకపోతే చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ తెలిపారు. అలాగే ద్విచక్రవాహనదారులు కూడా తప్పక హెల్మెట్లు దరించాలని నిబంధనలు పాటించాలని అన్నారు. నిబంధనలు పాటించనివారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రావూస్‌లో నేషనల్ లెవెల్ మేనేజ్‌మెంట్ ఫెస్ట్



**నెల్లూరు, ఏఫ్రిల్15 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక రావూస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో శనివారం నేషనల్ లెవెల్ మేనేజ్‌మెంట్ ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. రెసొనెన్స్ 2K23 కార్యక్రమంలో భాగంగా ఐఎంఎఫ్ఎస్, అభ్యాస, క్యాట్ పాయింట్, సావన్, అక్షయ్య కంస్ట్రక్షన్స్, రెడ్‌వింగ్స్, టీ గ్యారేజీ, ఆహా రెస్టారెంట్, అన్విక్రాస్ ఫ్యాషన్, సంస్థల నిర్వాహకులు వారి మానేజర్స్ కోసం క్విజ్, న్యూ స్టార్స్ అప్, కేస్ స్టడీస్, ఫ్యాషన్‌షో వంటి వాటిని నిర్వహించారు. ఈ సందర్భంగా రావూస్ విద్యా సంస్థల డైరెక్టర్ వై.శి వసంకేత్ మాట్లాడుతు విద్యార్థుల్లో పోటీ తత్వం, గెలపొందే భావం, సోధరబావం వంటిని ఇటువంటి కార్యక్రమాల నిర్వహణద్వారా పెరుగుతాయన్నారు. ఉన్నత విద్యను అందించాలన్నా, ప్రముఖకంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నా తమ విద్యాసంస్థలకే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రావూస్ సిఈఓ శివారెడ్డి, లతోపాటూ నగరంలోని కృష్ణచైతన్య, నారాయణ, జెనెక్స్ విజన్, ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ని కలిసిన జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి



**నెల్లూరుఅర్బన్, ఏప్రిల్15, ప్రభాతవార్త** నెల్లూరుజిల్లాలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ హరి నారాయణ్ ఐఏఎస్ జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ కలిస్యారు. జిల్లాలో అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలు, అక్రమ లేఅవుట్‌లతో పాటు అనేక రకమైన సమస్యలు ఉన్నాయి. మీ దృష్టికి తీసుకొస్తామని తెలపడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ తోడ్పాటు కావాలని కోరారు. బదిలీ అయిన కలెక్టర్ చక్రధర్‌బాబు గారు ప్రజల పట్ల ఎంతో బాధ్యత కలిగిఉండే వారిని జిల్లాలో ఏ సమస్య దృష్టికి తీసుకువచ్చిన సంబంధిత అధికారులు విచారించి బాధితులకు తగున్యాయం చేసే విధంగా ఉండేవారని, జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జిల్లాలో ఉన్న సమస్యలను తమదృష్టికి తీసుకువస్తామని తమరు అందుబాటులో ఉండి తగు చర్యలు చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొ న్నారు.

## ఆస్థిపన్ను చెల్లింపుపై 5శాతం రాయితీని వినియోగించుకోండి



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్15, ప్రభాతవార్త** 2023-24ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి చెల్లించాల్సిన ఆస్థిపన్నులను ఈ నెలాఖరు లోపు చెల్లిస్తే 5శాతంరాయితీ వస్తుందని, ఆస్తి పన్ను చెల్లింపుదారులకు విస్త్రతంగా ప్రచారం కల్పించి పన్ను వసూళ్లను పెంచాలని నగరపాలక సంస్థ కమీషనర్ వికాస్ మర్మత అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులతో కార్యాలయంలోని కమీషనర్ ఛాంబర్‌లో శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నగరపాలక సంస్థపరిధిలోని ఆస్థి, కుళా యి, డ్రైను, ఖాళీ స్థలం పన్నుల వసూళ్లకు నిర్దేశించిన లక్ష్యాలను వందశాతం వసూలు చేయాలని ఆయన సూచించారు. అధికారులంతా కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు కృషి చేయాలని కమీషనర్ కోరారు. ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ కమీషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రాజేశ్వరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గిరిధర్‌రెడ్డి



**నెల్లూరు ఏప్రిల్ 15, ప్రభాత వార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి, పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి. చంద్రమోహన్‌రెడ్డిని రూరల్ నియోజ కవర్గంలోని అల్లీపురంలోని ఆయన నివాసంలో శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి. శ్రీధర్‌రెడ్డి తమ్ముడు కోటంరెడ్డి. గిరిధర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి పూల మొక్కను అందచేశారు. గిరిధర్‌రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరిన అనంతరం ఆయ నను మొదటసారిగా కలవడం జరిగింది.

## మానమ్మకం నువ్వే జగన్- మాభవిష్యత్ నువ్వే జగన్



**బుచ్చి ఏఫ్రిల్ 15 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీలోని 17 వార్డులో జొన్నవాడ దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ గుంటూరు కామేశ్వరీ,సచివాలయం కన్వీనర్ గుంటూరు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మానమ్మకం నువ్వే జగన్- మాభవిష్యత్తు నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతుకోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి నేతృత్వంలో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున న్టట్లు వారు తెలిపారు. ఎక్కడికి వెళ్లిన ప్రజలు ఆదరిస్తున్నారని వారు తెలిపారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు కాంక్షిస్తున్నారని ఆమె తెలిపారు.సంక్షేమ పథ కాలకు నిర్వచనం చెప్పిన ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని వారు ప్రశంసించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఇంటికి స్టికర్ వేసి,వారి సెల్‌ఫోన్‌కి కూడా స్టికర్ అంటించి ముమ్మరంగా ఈకార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో గృహసారదులు తదితరులున్నారు.

## ఎస్పీని కలిసిన మాజీ ఎఫ్‌సిఐ డైరెక్టర్ అంకినపల్లి



**నెల్లూరు, ఏప్రిల 15ప్రభాతవార్త:** ఎస్పీగా నూతనంగా బాధ్యతలను చేపట్టిన కె.తిరుమలేశురెడ్డి ని వింజమూరు మండల వైసిపి సీనియర్ నాయకులు, ఎఫ్‌సిఐ మాజీ డైరెక్టర్ అంకినపల్లి ఓబులురెడ్డి , వైసిపి యువజన నాయకులు అంకినపల్లి శివశంకర్‌రెడ్డి, కొండాపురం వైఎస్ఆర్‌సిపి నాయకుడు నర్రా మాల్యాద్రి శనివారం కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు .వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో త్వరలో జరగనున్న గుహమల్లీశ్వర శ్రీలక్ష్మీనరి ౦్యహస్వామి బ్రహ్మోత్స వాలకు విచ్చేయాలని ఆహ్వానం పలికారు. గతంలో జిల్లాలో పనిచేసిన అనుభవం ఉన్నందున రానున్న ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలకు ఎలాంటి లోపం లేకుండా తగురీతిలో స్పందిస్తూ చాకచక్యంగా లా అండ్ ఆర్డర్ ను ఎస్పీ నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కొడవలూరులో " గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం



**కొడవలూరు ఏప్రిల్15 ప్రభాతవార్త :** చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, పవన్ కళ్యాణ్ ఎన్ని వేషాలు వేసినా ప్రజలు పట్టించుకోరనీ.!. కాబట్టి ప్రజల మనిషి, అందరివాడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. కొడవలూరు మండలంలోని సచివాలయ పరిధిలో ఎన్టీఆర్ కాలనీ, రైలుగేటు కాలనీ తదతర ప్రాంతాలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదేశాలు మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పథకాలను అందజేయడమే లక్ష్యంగా కోవూరు నియోజకవర్గంలో చేపట్టిన " గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంను డీసీఎమ్మెస్ వీరి చలపతిరావు ఆధ్వర్యంలో, కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి, స్థానిక మండల నాయకులు, కార్యకర్తతో మరియు మండల అధికారులతో కలసి ప్రతి ఇంటింటకు వెళ్లి, వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రామంలోని లబ్ధిదారుల కుటుంబాలకు అందిన సంక్షేమ పథకాలను, వాటికి సంబంధించిన కరపత్రాలు అందజేయటం జరిగింది. అంతేకాక స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోదుపు గ్రూప్‌లకు ఆయన చేతుల మీదగా చెక్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అవసరమైతేనే చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ పేరు జపంచేస్తాడు అని ద్వజమెత్తారు. అచలు ఎన్టీఆర్ చావుకు కారణం చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు, ఎలక్షన్స్ వస్తున్నాయి అంటే ఎన్టీరామారావు పేరు గుర్తుకొస్తుంది అని అన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప్పుడు మాత్రం పార్టీ నాయకులు, కార్యకర్తలు గుర్తురారని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా వైసీపీ పార్టీ అదినాయకుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 2లక్షల కోట్ల రూపాయలును రాష్ట్ర ప్రజలకు ఇచ్చారని వెల్లడించారు. మా నాయకుడిని ప్రశ్నించే ధైర్యం చంద్రబాబు నాయుడుకు లేదని అన్నారు. ఏది ఏమైన ప్రజలు మాకు బ్రహ్మరథం పడుతున్నారు అని, వచ్చేది తమ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసిఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపిపి గాలిజ్యోతి, జెడ్పీటీసీ సరోజనమ్మ, ఎంపిడీఓ సుబ్రహ్మణ్యం, ఎస్సై సుబ్బారావు, ఇఒపిఆర్‌డి నాగరాజు, ఇరిగేషన్ ఎఇ పార్ధసారధి, హౌసింగ్ ఎఇ రమేష్ కుమార్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎఇ. రమేష్, ఎంఇఓ వసంతకుమారి, ఐసిడిసిఎస్ ఎపిఎమ్ రుక్మిణి, వ్యవసాయ అధికారి లక్ష్మీ, య విఆర్ఓ , కార్యదర్శి , గ్రామ సర్పంచ్, మండల వైసిపి నాయకులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డే



**కోవూరు, ఏప్రిల్ 15ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డినే ప్రమాణ స్వీకారం చేస్తారని ఇప్పటికే ప్రజలు ఎంపిక చేసుకున్నారని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామంలో శనివారం ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా మేనిఫెస్టోలో చెప్పిన హామీలను నెరవేరుస్తూ ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారన్నారు. గతంలో ప్రభుత్వ పథకాలు లబ్దిదారులకు అందాలంటే నాయకులకు, జన్మభూమి సభ్యులకు చేయి తడిపితేనే మంజూరయ్యేవన్నారు. ప్రస్తుత వైసీపీ పాలనలో అర్హత కలిగి ఉంటే పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. ఇప్పటికే కోవూరు నియోజకవర్గాన్ని ప్రసన్నకుమార్‌రెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేసేలా చర్యలు చేపట్టారన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించడమే కాకుండా పార్టీ అందజేసిన ప్రశ్నావలిని అక్కడికక్కడే పూరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు శ్రీహరి, నేతలు జి. హరిప్రసాద్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సుభాషిణి, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ఉన్నారు.

## ఒంగోలు ఇన్‌చార్జ్‌గా రాధాకృష్ణ



**నెల్లూరు ఏప్రిల్ 15, ప్రభాతవార్త–వైద్యం** భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, ఒంగోలు జిల్లా ఇన్‌చార్జ్‌గా నెల్లూరుకు చెందిన ముక్కు.రాధాకృష్ణను నియమించినట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ కార్యాలయం నుండి శనివారం భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల.గోపీశ్రీనివాస్ విడుదల చేసిన ఆ ప్రకటనలో రొంగల తెలిపారు.

## నిర్మాణాల విషయంలో అలసత్వం తగదు



**కోవూరు, ఏప్రిల్ 15ప్రభాతవార్త :** ప్రభుత్వం అర్హత కలిగిన లబ్ధిదారులకు అందించిన ఇళ్ల నిర్మాణాల విషయంలో లేఅవుట్ కన్వీనర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు అలసత్వం ప్రదర్శించడం మంచిది కాదని కోవూరు మండల ప్రత్యేకాధికారి, పరిశ్రమల శాఖ జీఎం మారుతీ ప్రసాద్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం పంచాయతీ కార్యదర్శులు, లేఅవుట్ కన్వీనర్లు, గ్రామ సచివలయ ఉద్యోగులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని ఇళ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా లబ్ధిదారులు కూడా ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే లబ్ధిదారులకు గృహ నిర్మాణ శాఖ ద్వారా వారికి కావాల్సిన సిమెంట్, ఇసుక, కమ్ములు అందజేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కూడా వరికి కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తిచేసేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రదానంగా విధుల నిర్వహణలో అలసత్వం లేకుండా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణ శాఖ డీఈ జగదీశ్వరి, ఎంపీడీవో శ్రీహరి, ఈవోపీఆర్డీ కల్పన, గృహ నిర్మాణ శాఖ ఏఈ వెంకటేశ్వర్లురెడ్డి, తదితరులు ఉన్నారు.

## నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, ఏప్రిల్ 15ప్రభాతవార్త :** కోవూరు మండలం నేతాజీనగర్, గుమ్మలదిబ్బ, తదితర ప్రాంతాల్లో జరుగుతున్న సైడు కాలువ నిర్మాణ పనులను శనివారం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. దాంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి పనులు సాగాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన తర్వాత తప్పనిసరిగా క్యూరింగ్ చేయాలన్నారు. ఏఈ జగదీష్, తదితరులు ఉన్నారు.

## క్రీడాస్ఫూర్తి తప్పనిసరి



**కోవూరు, ఏప్రిల్ 15ప్రభాతవార్త :** ప్రతి క్రీడాకారుడు గెలుపు ఓటమిలను సమానంగా తీసుకుని క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. కోవూరులోని చర్చిరోడ్డు ప్రాంతంలో శనివారం టి. పుల్లయ్య మెమోరియల్ జిల్లా స్థాయి ఆహ్వానిత చెడుగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నెల్లూరు జిల్లా క్రీడలకు పుట్టినిల్లు అని అనేక మంది క్రీడాకారులు ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా పొంది ఉన్నారన్నారు. ఇప్పటికే చెడుగుడు, కబడ్డీ క్రీడలకు నెల్లూరు జిల్లా అంటేనే రాష్ట్రస్థాయిలో మంచిపేరు ఉందన్నారు. ఇటువంటి పోటీలను తరచుగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను వెలికి తీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రధానంగా ఇటువంటి క్రీడలు దేహ దారుఢ్యాన్ని పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తాయన్నారు. ముఖ్యంగా ప్రతి క్రీడాకారుడు తప్పనిసరిగా గెలుపు ఓటమిలను సమానంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి లవకుమార్ మాట్లాడుతూ ఇటువంటి పోటీలను క్రమం తప్పకుండా నిర్వాహకులు నిర్వహిస్తూనే ఉన్నారన్నారు. క్రీడాకారులు, క్రీడాభిమానులు కూడా ఎంతగానో ప్రోత్సహి స్తున్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అమర్, పవన్, తదితరులు ప్రసంగించారు. అనంతరం ఈ పోటీలను ప్రారంభించి తొలి మ్యాచ్‌ను వీక్షించారు.

ఆహ్వానిత టీమ్‌లు ఇవే..జిల్లా వ్యాప్తంగా 16 టీమ్‌లను ఈ పోటీలకు ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ముదివర్తి, మోఒపూరు, అల్లూరు, గోగులపల్లి, దువ్వూరు, విడవలూరు, సోమరాజుపల్లి, ముదివర్తిపాలెం, యల్లాయపాలెం, మినగల్లు, రావూరు. ముక్తాపురం, కొత్తవంగల్లు, ఇందుకూరుపేట , క్రైస్తవపాలెం, కోవూరు టీమ్‌లు మాత్రమే ఈ పోటీలో పాల్గొంటాయని నిర్వాహకులు అమర్, శ్రీనివాసులు తెలిపారు. కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు డేవిడ్ జాన్సన్, విజయానంద్, ఉన్నారు.

## కపాడిపాలెం అభివృద్ధి పనులపై దృష్టి



**నెల్లూరు సిటీ,ఏప్రిల్15,ప్రభాతవార్త** నెల్లూరు నగరం 51వ డివిజన్ కపాడిపాలెం ప్రాంతంలోని పలు అభివృద్ధి పనుల పూర్తిపై దృష్టి పెట్టాలని మాజీమంత్రి నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ అధికారులకు సూచించారు.దండువారివీధి,రైల్వే ఫీడర్స్ రోడ్డు,తదితర ప్రాంతాలలో గడపగడపకు మన ప్రభుత్వం 105వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.స్థానిక సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తామన్నారు.కపాడిపాలెంలో డ్రైను ,రోడ్లు 40ఏళ్లుగా అలాగే ఉన్నాయని,అందుకు సంబంధించి డిపిఆర్‌సిద్ధం చేయాలని అధికారులకు తెలిపామన్నారు.డిపిఆర్ సిద్ధం కాగానే డ్రైన్లు,రోడ్లు నూతనంగా నిర్మించి పనులు పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కాయల సాహిత్య,వైఎస్ఆర్‌సిపి నాయకులు,తదితరులుపాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు మేయర్ ఆర్థిక సహాయం



**నెల్లూరు కార్పొరేషన్,ఏప్రిల్15,ప్రభాతవార్త** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 12వ డివిజన్‌లో ఉన్న మంగళదిబ్బ టిడ్కో ఇళ్ళ దగ్గర మూడు గిరిజనఇళ్లు గతరాత్రి అగ్నిప్రమాదానికి గురికావడం జరిగింది.వెంటనే విషయం తెలుసుకున్న నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ సంఘటనా స్థలానికి చేరుకొని వారిని పరామర్శించి తమ వంతుగా ఒక్కొక్క గిరిజన కుటుంబానికి 5వేల రూపాయలతో పాటు నిత్యావసర సరుకులను శనివారం అందజేశారు.ఈ సందర్భంగా మేయర్ స్రవంతిజయవర్ధన్ మాట్లాడుతూ 12వ డివిజన్ మంగళదిబ్బ గతరాత్రి మూడు గిరిజన కుటుంబాలకు చెందిన ఇళ్ళు అగ్ని ప్రమాదానికి గురి అయ్యి సర్వం కోల్పోడం జరిగిందన్నారు.నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు వారికి తమవంతు సాయంగా ఒక్కొ గిరిజన కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సాయం,ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించడం జరిగిందన్నారు.అనంతరం యంఆర్‌ఓతో ఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వం నుండి వారికి రావాల్సి నటువంటి సహాయం తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలనిమేయర్ ఆదేశం చారు. స్థానిక నాయకులు రమేష్‌యాదవ్,షాహుల్,షఫీ,ఇమ్రాన్,అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి మహిళానేత మల్లి నిర్మల వైసీపీలో చేరిక



**నెల్లూరు సిటీ,ఏప్రిల్ 15,ప్రభాతవార్త** వెడ్డర సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు,రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్,తెలుగు మహిళాఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లి నిర్మల వారి మిత్రబృందం సుమారు 300మంది నగరంలోని ఇస్కాన్ సిటీ ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనిల్‌కుమార్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎమ్మెల్యే అనిల్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమపాలన నచ్చి టిడిపిలో క్రియాశీలక పదవులు పొంది న మహిళానేత మల్లి నిర్మల వైసీపీలో చేరడం సంతోషంగా ఉందన్నారు.వడ్డెర సంఘం తరుపున ముఖ్యమంత్రికిమద్దతు ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.నమ్మకంతో పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని భరోసా కల్పించారు.అనంతరం మల్లి నిర్మల మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం ఒడిదుడుకులను సైతం లెక్క చేయగా స్థిరంగా నిలబడిన ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ సమక్షంలో పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి ఆశయాలను సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లాలుయాదవ్,మోహన్,లికిత్,గణేష్,ఫుజైల్,షఫీ, రాహుల్,సాయి,సనత్,శైలజ,పద్మ,వెంకమ్మ,నాగేశ్వరమ్మ,తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో జంగమ కార్పొరేషన్ చైర్‌పర్సన్ వావిలేటి ప్రసన్న,వైఎస్ఆర్‌సిపి నాయకులు మానికల సునీల్,నూనె ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఆదాలకు ధన్యవాదాలు



**నెల్లూరు సిటీ,ఏప్రిల్15,ప్రభాతవార్త** నెల్లూరు ఎంపీ,రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి పవిత్రమైన రాంజాన్ మాసంలో బారా షాహిద్ దర్గాకు 15కోట్ల రూపాయలు మంజూరు చేయించి ముస్లింల కోసం ప్రత్యేకమైన కానుకగా తెచ్చారని వైసీపీమైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ సలీం కొనియాడారు.ఎంపీ ఆదాల నివాసంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ నెల 21వ తేదీన సాయంత్రం సిపిఆర్ కళ్యాణ మండపంలో ఎంపీఆదాల తన సొంత నిధులతో ఇఫ్తార్ విందు ఇస్తున్నారని తెలిపారు.ముస్లింలందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు.నమాజ్‌తో పాటు విందు ఏర్పాట్లు ఉన్నాయన్నారు. రూరల్ మైనారిటీ వైసీపీ అధ్యక్షులు షేక్.కంతర్‌అలీ మాట్లాడుతూ రూరల్ పరిధిలో ఒక షాది మంజిల్‌ను పేదలకోసం నిర్మించాలని ఎంపీ ఆదాలను కోరామన్నారు.బారా షాహిద్ దర్గాకు నిధులు మంజూరు చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డికి బారాషాహిద్ దర్గా పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ఇస్మాయిల్ ఖాద్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కార్పొరేటర్లు రియాజ్,సత్తార్ తదితర నేతలు పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎస్పీని కలిసిన నేదురుమల్లి



**నెల్లూరుఏప్రిల్15,ప్రభాతవార్త** జిల్లాకు నూతనంగా నియమించబడిన కలెక్టర్ హరినారాయణ్ ,ఎస్పీకె.తిరుమలేశ్వర్‌రెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డు చైర్మన్,వెంకట గిరి నియోజకవర్గం సమన్వ యకర్త తిరుపతి జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్య క్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిపి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఘనంగా జెనెక్స్‌విజన్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు



**నెల్లూరు,ఏఫ్రిల్15 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక జెనెక్స్ విజన్ డిగ్రీకళాశాల వార్షికోత్సవ వేడుకలు–2023 ను నగరంలోని పిఎస్ఆర్ కళ్యాణమండపంలో శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల డైరెక్టర్ ఎన్.వెంగళరెడ్డి, పి.కొండలరావులు ముఖ్యఅతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి సంవత్సరం వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఉద్యోగాలు సాధించిన తమ విద్యార్థులను వారి తల్లిదండ్రులను సత్కా రించుకోవటం జరుగుతుందన్నారు. నూతన విద్యావిధానాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ,వారికి త్వరిత గతిన ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకమైన సిఆర్‌టి స్టాఫ్ టీంను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. సిఏపి కోర్సుల్లో ఇండియా స్థాయిలో 10ర్యాంకులు తమ విద్యార్థులు కైవశం చేసుకోవటం గర్వకారణమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించేందుకు, మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషిచేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునందుకు సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఆల్‌ఇండియా స్థాయిలో 10ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిని సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అతిధులు పి.తేజ, ఎస్ జ్యోతి, కళాశాల ప్రిన్సిపాల్ జే.అనిల్ కుమార్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సు ఢీకొని యువకుడు మృతి



**కావలి రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త** ఆర్టీసి బస్సు ఢీకొని గుడ్లూరు మండలం రాపూరుకు చెందిన కుట్టుబోయిన దినేష్(23) మృతి చెందాడు. స్థానికులు, కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు కుట్టుబోయిన దినేష్ బంధువుల ఇంటికై కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామానికి వచ్చాడు. శనివారం రుద్రకోట నుండి స్వగ్రామమైన రాపూరుకు బైక్‌పై బయలుదేరాడు. రుద్రకోట సర్వీస్ రోడ్డు వద్ద మలుపు తిరిగే సమయంలో కావలి నుండి ఒంగోలు వెళ్తున్న హైయర్ ఆర్టీసి బస్సు బలంగా ఢీకొనడంతో దినేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. కావలి రూరల్ ఎస్ఐ వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒక్కగానొక్క కుమారుడు మృతి చెందడంతో తల్లి తులశమ్మ రోదనలు మిన్నంటాయి.

## ప్రతి గడపకు సంక్షేమం ఆనందం



**ఆత్మకూరు,ఏప్రిల్15ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి పాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తూ ఆనందానిన కలిలగిస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొ న్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో భాగంగా 2వరోజు వెన్నవాడ సచివాలయ పరిధిలోని గండ్లవీడు,యర్రబల్లి, వెన్నవాడ గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాల గురించి వారికి తెలియజేస్తూ సమస్యలను తెలుసు కున్నారు. సమస్యల పరిష్కారం కోసం రివ్యూ సమావేశం నిర్వహిస్తున్నామని, అన్ని శాఖల అధికారులు ఆసమావేశాలకు హాజరవుతారని, ప్రనజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలో 93 సచివాలయాలు ఉండగా 44వ సచివాలయం పరిధిలో పర్యటిస్తున్నామని ఆయా గ్రామాల్లో కుటుంబాల వారు సంక్షేమ పాలన పట్ల ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇంకామరింత వేగంగా ప్రజల్లోకి వెళ్ళాలని ఇప్పటి నుంచే ప్రణాళికలను సిద్ధం చేసుకున్నామన్నారు. గండ్లవీడు బిసికాలనీలో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్ విధుల నుండి వెళ్ళిపోయాడని, తమకు సంక్షేమ పథకాలు అందడం లేదని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన ఎంపిపి, ఎంపిడిఓలను సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మేకపాటి ప్రతి ఇంటికి వెళ్ళి ఆయా కుటుంబాల వారిని ఆప్యాయంగా పలుకరించి సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను తెలుసుకుంటుండడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.